నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 06 జనవరి 2024 పేజీలు 8



ఈనెల 9, 25న రా...

# కదలిరా..!

- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**కర్నూలు, సూర్య ప్రతినిధి:** కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ నెల 9, 25వ తేదీల్లో రెండు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. రానున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రా... కదలిరా.. పేరుతో నిర్వహిస్తున్న సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. ఈ సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారని పేర్కొంటున్నారు. ఈ నెల 9వ తేదీన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో, 25 తేదీన కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణాల్లో ఎన్నికల శంఖారావం పూరిస్తారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ రెండు సభలను పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



వైఎస్సార్ కాంగ్రెస్‌లో

# 'నేనంటే నేనే'

- రోజుకోపేరు ప్రచారం
- కుడా చైర్మెన్ హర్ష మదిలో ఎవరో...





**కోడుమూరు, మేజర్‌న్యూస్:** రానున్న 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రలో ఎన్నికల కమీషనర్ పర్యటన ఖరారవుతుందన్న వార్తలు వెలువడుతుందన్న సమయంలో కోడుమూరు నియోజకవర్గంనుండి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో అభ్యర్థి నేనంటే నేనని రోజుకోపేరు వెలుగులోకి వస్తుంది. వైయస్సార్‌పార్టీ తరుపున ఆశావాహులసంఖ్య విపరీతంగా పెరుగుతోంది. నియోజకవర్గం యస్సి రిజర్వుడు నియోజకవర్గం కావడంతో ఎక్కువమంది ఆశావాహులు ఇక్కడినుండి తమ రాజకీయ భవిశ్యత్తును పరీక్షించు కొనేందుకు తహతహ లాడుతున్నారు. ఎన్నికల కురుక్షేత్రంలో నిలబడే ఆశావాహులు పార్టీ అధిష్టానం మెప్పుపొందాలన్నా,టికెట్ రావాలన్నా,గెలవాలన్నా కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఇక్కడ కీలకం. కాబట్టి టికెట్ ఆశిస్తున్న ఆశావాహులందరూ ముందుగా కూడా చైర్మన్ మన్ననలు పొందుతారు. ఆయన మదిలో ఎవరున్నారో ఇంతవరకు బహిర్గతం కాలేదు. అధిష్టానం నిర్ణయించినవారికే నా మద్దతు ఉంటుందని పలువురు ఆశావాహుల ముందు మిగతా 2లో

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

# అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాన్నలదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 5వ విడత నగదు పంపిణీలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చైతనైనా లబ్ధి పొందని రాష్ట్రంలోని 68,990మంది లబ్ధిదారులకు రూ.97.76కోట్లు సీఎం వైఎస్‌జగన్ లబ్ధిదారుల ఖాతాల్లోజమ చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపీ సంజీవకుమార్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం, పత్తికొండ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారులు తిలకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర సీఎంతో మాట్లాడారు. ద్వైవార్షిక నగదు పంపిణీకి సంబంధించి జిల్లాలో 3,089లబ్ధిదారులకు రూ.4.78కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును మిగతా 2లో



మెగా చెక్కును అందజేస్తున్న దృశ్యం



రాజాశ్యామలాంబ మహాయాగం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా రాజాశ్యామలాంబ

# మహాయాగం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరు పట్టణంలోని ధర్మపురి క్షేత్ర అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో చేపట్టిన రాజాశ్యామలాంబ మహాయాగం శుక్రవారం వైభవంగా జరిగింది. వేదపండితుల వేద పారాయణం, రాజాశ్యామలాంబ అమ్మవారి మూల మంత్రాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. యాగ మహాయజ్ఞం లో కోడుమూరు అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులతోపాటు దాదాపు 200కుటుంబాల దంపతులతో మిగతా 2లో

పాతకక్ష్యలే

# హత్యకు కారణం

- డోన్ డీఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి
- హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** 2023 డిసెంబర్ 31వ తేది రాత్రి మండల పరిధిలోని ఉంగరానిగుండ్ల గ్రామంలో ఎరుకల ఖాదర్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి, హత్య చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖాదర్‌ను హత్య చేసిన నిందితులను నంద్యాల జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు డోన్ డిఎస్‌పి వై.శ్రీనివాసరెడ్డి, పట్టణ సిఐ ప్రవీణ్‌కుమార్, డోన్ రూరల్ ఎస్సై పి.సుధాకర్‌రెడ్డి, జలదుర్గం ఎస్సై వై.విజయ్‌కుమార్‌లు వారి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ముద్దాయిల గురించి ముమ్మర గాలింపు జరుపుతుండగా, 2024, 4వ తేది గురువారం ముద్దాయిలు పట్టణ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద ఉన్నారన్న సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు శుక్రవారం డోన్ డిఎస్‌పి వై.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అలాగే పాతకక్ష్యలతోపాటు ఎరుకల కులానికి చెందిన వారు తమ గ్రామంలో ఉండడాన్ని జీర్ణించుకోలేక ముద్దాయిలు ఖాదర్‌పై దాడిచేసి హత్యకు పాల్పడ్డారు.

**అరెస్ట్ చేసిన ముద్దాయిలు**

మెట్ల పెద్ద ఓబులేసు, తలారి సిసింద్రీ, యాదవబోయిన నవీన్‌కుమార్, మెట్ల మధు, మెట్ల చిన్నమద్దయ్య, షేక్అబ్దుల్, షేక్ ఖాజా, షేక్ అహ్మద్, షేక్ షరీఫ్, మెట్ల మనోహర్, బోయ రంగస్వామి, గొల్ల పవన్‌కుమార్, బోయ అంజనయ్య అనే 14 మందిని అరెస్ట్ చేసినట్లు డోన్ డిఎస్‌పి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు.



ముద్దాయిలను అరెస్ట్ చూపుతున్న డోన్ డిఎస్‌పి, సిఐ, ఎస్సైలు

సూర్య



# వైఎస్సార్ కాంగ్రెస్‌లో 'నేనంటే నేనే'

(మొదటిపేజీ తరువాయి)

ఆయన చెప్పుతున్నారు. 2019 ఎన్నకలముందు పరిగెల మురళీకృష్ణ టికెట్ ఖరారని అందరూ భావిస్తున్న సమయంలో కోట్ల హర్ష పార్టీలోచేరి చక్రంతిప్పి అధిష్టానం నుండి జరదొడ్డి సుదాకర్‌కు టికెట్ తెప్పించుకొన్నారు. పార్టి అధిష్టానంకు యిచ్చిన మాట ప్రకారంగానే కోట్ల హర్ష వైద్యవృత్తిలో కొనసాగుతున్న జరదొడ్డి సుదాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాడు. అనంతరం ఇరువురి మద్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేకు,కూడా చైర్మన్ మద్దత్తు ఇవ్వడన్న విషయం తెలిసి ఆశావాహులు కోట్ల హర్ష మదిలో పడేందుకు వరుసగా క్యూ కట్టారు.ఇదిలావుండగా రానున్న 2024 ఎన్నికల్లోనూ అధిష్టానం మరోసారి తనకేటికెట్ ఇస్తుందని,పార్టి ఆదేశించిన కార్యక్రమాలు చేయడంలోనూ,పార్టి చేపట్టిన ఐప్యాక్ సర్వేలల్లోనూ తనపేరు అగ్రబాగాన ఉందని,టకెట్ నాదేనని గెలిచేది నేనే అన్న ధీమాతో ఎమ్మెల్యే సుధాకర్ ఉన్నారు. అయితే టిటిడి మాజీ పాలకమండలి సబ్యులు పరిగెల మురళీకృష్ణ కూడ పార్టీకోసం అహర్నిశలు కష్టపడ్డానని, గతంలో అధిష్టానం ఇచ్చిన మాటకు కట్టుబడి,క్రమశిక్షణగల నాయకుడిగా పార్టి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉండి పనిచేశానని, కూడా చైర్మన్ ఆశీస్సులతో అదిష్టానం నాకే టికెట్ ఇస్తుందన్న ధీమానువ్యక్తం చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో వైయస్సార్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన మల్లెపోగు మణిగాంది 52 వేల మెజార్టీసాదించి రాష్ట్రంలోనే ద్వితీయస్థానంలో నిలిచారు. కూడా చైర్మన్ కోట్ల హర్షవర్దన్‌రెడ్డి,అధిష్టానం ఆదేశిస్తే 2024 ఎన్నికల్లో మరోసారి అధికమెజార్టీతో గెలుస్తానని అంటున్నారు. పార్టి పిలుపుమేరకు మణిగాంది విజయవాడకు వెళ్లి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి అభ్యర్థిగా తనపేరును పరిశీలించాల్సిందిగా విన్నవించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టి రాష్ట్రకార్యదర్శి సిహెచ్ మద్దయ్య కూడ టికెట్‌ను ఆశిస్తున్నారు. పావురాలగుట్టనుండి జగన్ చేపట్టిన పాదయాత్రద్వరా తన అడుగులు వైసిపి పార్టితోనే పడ్డాయని,పార్టికోసం జైలుకు వెల్లిన సందర్బాలు ఉన్నాయని,ఎక్కడ బెఎలక్షన్స్ జరిగినా పార్టికోసం శ్రమించానని, కూడా చైర్మన్,పార్టి అధిష్టాణం ఆశీస్సులు ఉన్నాయంటున్నారు. నియోజకవర్గంలో తనకు బందు,బలగం,మిత్రులు ఉన్నారని రానున్న 2024 ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించవల్సిందిగా సజ్జలను కలిసి కోరారు. అదిష్టానం టికెట్ తనకే ఇస్తుందన్న ధీమానువ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా రాష్ట్రవైద్యవిభాగపు కార్యదర్శి ఆదిమూలపు సతీష్ రానున్న ఎన్నికల్లో కోడుమూరు నియోజకవర్గంనుండే తన రాజకీయ అరంగేట్రంను ప్రారంభించనున్నారు. మైఫర్‌కళాశాలల సంస్థలనుండి ఆర్థికంగా స్థిరపడిపోయిన ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతోనే రాజకీయాలవైపు మొగ్గుచూపుతున్నానని ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోట్లహర్షను, అధిష్టానాన్ని కోరారు. మాజీ ఎమ్మెల్యే మదనగోపాల్ కూతురు గీతాశ్రీ,వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంద్యావిక్రమ్ లు ఈసారి టికెట్ తమదేనని కూడా చైర్మన్,అధిష్టనం ఆశ్శీస్సులు తనకే ఉన్నాయని చెప్పకుంటూ ఎవరికివారు నేనంటే నేనే అన్నదీమాను వ్యక్తం చేస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గం అబ్యర్థి ఎవరనే విషయంపై అదిష్టానం కసరత్తును ప్రారంబించిందని, పార్టి విడుదలచేసిన రెండవ లిస్టులో కోడుమూరు అభ్యర్థిపేరును ప్రకటించకపోవడంపై ఆశావాహులు ఊపిరి పీల్చుకున్నప్పటికీ సస్పెన్స్‌వారిని వెంటాడుతోంది. మూడవలిస్టులో ఎవరిని ప్రకటిస్తారోనన్న ఉత్కంట నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలమద్య నెలకొనివుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని నేనంటే నేనని,టికెట్ నాదేనని చెప్పుకొని తిరుగుతున్నా, బాణాసంచాపేల్చుకొని స్వీట్లు పంచుకున్నా కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డితో అధిష్టానం చర్చించిన తర్వాతనే ఈ ఉత్కంటకు తెరపడనున్నట్లు జోరుగా యిక్కడ ప్రచారం సాగుతోంది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

# అందాన్నలదే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థచైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్, డీఆర్‌డీఏ పీడీ సలీంబాష, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మయ్య, డీఎల్‌డీవో బాలక్రిష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గిరిజనుల జీవనోపాధి, వసతుల కల్పనకు ప్రణాళికలు



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్, ఎంపిడీఓ

**మహానంది, మేజర్‌న్యూస్ః** మహానంది మండలం ఆర్‌యస్.గాజులపల్లె గ్రామంలోని చెంచు కా లనీలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెంచు కాలనీలోని గిరిజనులందరికీ పక్కా ఇళ్లు, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారుల నిర్మాణం, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాసం, అందరికీ ఆరోగ్యం, అంద రికి పౌష్టిక ఆహారం, జీవనోపాదులు మెరుగు పరచడం మరియు ప్రచార సాధనాల కార్యక్రమంలో ఎంపీఓ మనోహర్, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పంచాయితి కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం

## నూతన కమిటి ఎన్నిక



మాట్లాడుతున్న సంఘం నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని శాలివాహన కార్యాలయంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని నంద్యాల జిల్లా అధ్యక్షులు మద్దయ్య తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 7వతేది ఆదివారం సాయిబాబ నగర్‌లోని కుబ్ర ఫంక్షన్ హాలులో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటి ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కూడా ఈ సమావేశంలోనే ఆవిష్కరిస్తున్నామని ఈ సమావేశానికి కుమ్మరి శాలివాహన కుటుంబ సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటికి అందరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, ప్రధాన కార్యదర్శి బలరాముడు, కోశాధికారి దస్తగిరి, గౌరవ అధ్యక్షుడు పట్నం రాముడు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ఉపాధ్యక్షుడు నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రాల్లో

## జొన్న కొనుగోలు ప్రారంభం

**గడివేముల, మేజర్‌న్యూస్ః** రబీ 2023-24 సీజన్‌లో జొన్నపంట మండలంలో 6వేల ఎకరాలలో సాగు చేశారని సివిల్ సప్లయ్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో కనీస మద్ధతు ధర క్వింటాకు రూ.3,180లతో కొనుగోలు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి తెలిపారు. రైతు సోదరులు పంట నమోదు చేసుకొని వేలిముద్ర వేయాలని, సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ప్రస్తుతం ఈ ప్రక్రియ జరుగుతుంది కాబట్టి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు సంచులు, హమాలి, రవాణా ఖర్చులు ప్రభుత్వమే అందజేస్తుందని ఎఫ్ఏక్యూ స్టాండర్స్‌కు లోబడి సరుకులు కొనుగోలు చేస్తారన్నారు.

# వైభవంగా రాజాశ్యామలాంబ మహాయాగం

(మొదటిపేజీ తరువాయి)

యాగంలో పాల్గొని పూర్వక అష్టాదశ శక్తి పీఠాంబికా సహిత శ్రీ విజయ రాజాశ్యామలాంబ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నలుబోలు విజయభాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, గురుస్వామి, గంగాధర్ గురుస్వామి, జీతూరి రవికుమార్‌స్వామి, గోపిస్వామి, జొన్నలగడ్డ కిరణ్‌స్వామి తదితరుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కోడుమూరు మాజీ ఎమ్మెల్య పరిగెల మురళీక్రిష్ణ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ కోట్ల కవితరెడ్డి, కోట్ల ఆదిత్యరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రాజాశ్యామలాంబ ఆలయం

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

## హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాల నందు బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి, పెద్దలు పనికి....పిల్లలు బడికి కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వందశాతం జిఈఆర్ సాధన కోసం 5 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, సంజీవరెడ్డి, రమణ, మహేష్, ఎడ్యుకేషన్ సెక్రటరీ షాజిదా, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

# చెవిలో పూలతో అంగన్‌వాడీల నిరసన



చెవిలో పూలతో నిరసన తెల్పుతున్న అంగన్‌వాడీలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలకు సి.ఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు పాదయాత్ర సమయంలో ప్రక్క రాష్ట్రమైన తెలంగాణకంటే వేతనాలు ఎక్కువ ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కాలం గడిచిపోతున్నా నేటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుపోగా అంగన్‌వాడీలపై జగన్ రెడ్డి ప్రభుత్వం అబద్దాలను ప్రచారం చేయడం దారుణమని వారు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దొర్నిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న నేటికి 25వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు వినూత్నంగా చెవిలో పూలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీలకు ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని ప్రమోషన్లను రాజకీయ జోక్యం అరికట్టాలని అంగన్‌వాడి పిల్లలకు అమ్మవొడి, యూనిఫాం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత 25రోజులుగా తమ సమస్యలపై సమ్మె చేస్తున్న ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోగా విధుల్లో చేరకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించే ధోరణిలోకి వెళ్లడం ఎంత వరకు సమంజసమని తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు పోరాటం ఆగదని సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో మండల అంగన్‌వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అద్యక్షులు జయలక్ష్మి మాధవి, టీచర్స్ వెంకట సుబ్బమ్మ, తులసమ్మ, సరోజినిబాయి, అరుణ కుమారి, లక్ష్మీదేవి, రమాదేవి, మంజుల, దానమ్మ, ఈశ్వరమ్మ, సుశీల, విజయలక్ష్మి, మహాలక్ష్మి, శారద, రాజేశ్వరీ, మల్లేశ్వరీ, లావణ్య, సుభాషిని, మార్తమ్మ, జ్ఞానమ్మ, లీలావతమ్మ, ఉమాదేవి, పద్మావతీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి..ఎంపీడీవో గోపికృష్ణ




**పాములపాడు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తీసుకొచ్చిన కార్యక్రమం 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'. ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఈ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అని ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు.ఏడిఏ ఆంజనేయ,ఎంపీడీవో గోపికృష్ణ, తుమ్మలూరు గ్రామం లో సర్పంచ్ ప్రసాద్ రావు అధ్యక్షతన వికాసి భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. పథకాలపై గ్రామీణ స్థాయిలో చాలామందికి అవగాహన లేకపోవడం.. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న లబ్దిదారులకు లబ్ది చేకూరకపోవడం లాంటివి కేంద్రం దృష్టికి వచ్చాయి. దీంతో కేంద్రం అందరికీ అన్నీ పథకాల లబ్ది చేకూరేలా.. ఈ కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరించామన్నారు ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు నరేంద్ర మోడీ పథకాలపై ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు చూపించారు ఆధార్, మెడికల్, హెచ్.పీ గ్యాస్ క్యాంపులను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, పశు వైద్య అధికారి అనిల్, వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు నాయుడు, ఏపీఓ విమలమ్మ ఏపిఎం అనురాధ ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత ప్రభావతి వాలంటీలు సిబ్బంది పాల్గొన్నారు.


**KURNOOL MUNICIPAL CORPORATION**

e-Procurement Notice

Tender Notice No.17-1 to 17-25/GGMP/EE&SE/Knl/23-24, dt. 29-12-2023
(7 days short tender)

| | |
|---|---|
| Name of the Scheme | GGMP Funds |
| No of worksBid | 25 |
| Bid document download starting date | 06/01/2024 at 5:30 P.M |
| Bid document download end date | 16/01/2024 at 4:00 P.M |
| Last Date & Time for receipt of Bids | 16/01/2024 at 5:00 P.M |
| Commercial Bid Opening Date | 16/01/2024 at 5:30 P.M |

Further details and Corrigendum can be seen @ e procurement market place at **www.tender.apeprocurement.gov.in** A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.
**For Contact 9849908497, 9849908470.**

**Sd/-A.Bhargav Teja, I.A.S.,**
**Commissioner,**
**Kurnool Municipal Corporation,**
**Kurnool.**


కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యత

## తీసుకోలేదు.. జి. నర్సింహులు..



**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు బాధ్యతలుతీసుకొన్నట్లు కొన్ని దినపత్రి కల్లో వచ్చిన వార్తలోఏలాంటి నిజం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుడిసే నర్సింహులు ఓ ప్రకటనలో ఖండించారు. అలాగే తాను మంత్రాలయం నియోజకవర్గం నుంచి అధ్యక్ష పదవికిజిల్లాకాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా నన్ను నియమి ంచలేదని ఆయన తెలియజేశారు.


**CHANGE OF NAME**

I, **SHAIK RIZWANA BEGUM** alias **RIZWANA SHAIK** W/o. **SHAIK SIRAJ BASHA**, resident of H.No: 81-156, Parvathi Nagar, Kallur (M), Kurnool Dist., A.P., India. That in my husband **Passport bearing No: P0183588**, my name was wrongly mentioned as **RIZWANA SHAIK** (before marriage & Aadhar card) instead of **SHAIK RIZWANA BEGUM** (after marriage), that both the names belong to me only and it is one and the same. Hence I request to concerning Authorities please accept this affidavit and kindly consider my name as **SHAIK RIZWANA BEGUM** (reason of change). This is for kind information of all concerned.


అంగన్వాడీల సమస్యలు

## పరిష్కరించండి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ సంఘాల సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్టమైన డిమాండ్లతో 24 రోజులుగా సమ్మె జరుగుతోందని, చర్చలు జరిగినప్పటికీ వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలుకు సంబంధించి నిర్దిష్టమైన హామీ ఏదీ ఇవ్వలేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రమేష్ కుమార్ పేర్కొన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తున్నామని హామీ ఇచ్చినప్పటికీ జిఓ ఇవ్వలేదని తెలిపారు. ఫేస్ యాప్ రద్దు, సంక్షేమ పథకాల అమలుపైనా ఎటువంటి స్పష్టతా ఇవ్వలేదని పేర్కొన్నారు. అంగన్వాడీ ప్రధాన డిమాండ్ల కోసం ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని వేతనాల పెంపు ప్రకటన చేయాలని కోరారు. అంగన్వాడీలు శివలక్ష్మి శ్రీలత నాగమణి హేమలత రమణ బాయి నాగమద్దమ్మ ఉమామహేశ్వరి జ్యోతి కుమారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** ఎస్టీయూ వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 7వతేదీన నిర్వహించే సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.గోకారి, టికె.జనార్ధన్లు అన్నారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడారు. ఎస్టీయూ 75సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా ఉపాధ్యా యులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 9న ఎస్టీయూ భవనంలో రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ సంజీవకుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## వినూత్న రీతిలో అంగన్వాడీల నిరసన

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు అన్నారు. స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు నిరవధికంగా చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 25 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు కొంగు దండాలతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



జీజీహెచ్ పల్మోనాలజీలో

## పండ్లు పంపిణీ

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పల్మోనాలజీ విభాగంలో శుక్రవారం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ 35వ వర్ధంతి సందర్భంగా ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి, పల్మోనాలజీ హెచ్ఓడీ డాక్టర్ శ్రీకాంత్, కామ్రేడ్ సూర్యనారాయణ ట్రస్టు చైర్మన్ ప్రభాకర్రెడ్డి, కార్యదర్శి రామక్రిష్ణ, కోశాధికారి సాయిబాబా, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్దేశాయ్, నగర కార్యదర్శి రాముడు పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## బైక్పై నుండి కిందపడి అంగన్వాడీ హెల్పర్కు తీవ్ర గాయాలు

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్‌ః** డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు చేపడుతున్న సమ్మెకు మండల పరిధిలోని వెల్దుర్తి ప్రాజెక్ట్, రామళ్ళకోట సెక్టార్లోని లింగాలపల్లి గ్రామ అంగన్వాడికేంద్రం అంగన్వాడి హెల్పర్ దస్తగీరమ్మ శుక్రవారం ద్విచక్రంపై వస్తుండగా, లింగాలపల్లి గ్రామ మార్గంలో ప్రమాదవశాత్తు బైక్పై నుండి కిందపడిపోయింది. దీంతో దస్తగీరమ్మకు తీవ్రగాయాలైయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను కర్నూలు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెల్దుర్తి ప్రాజెక్ట్ టీచర్స్ కర్నూలు ఆసుపత్రికి చేరుకొని ఆమెను పరామర్శించారు.


హెల్పర్ దస్తగీరమ్మను పరామర్శిస్తున్న ప్రాజెక్ట్ టీచర్లు

## ఇరువురు మద్యం విక్రేతల పై కేసు నమోదు



**క్రిష్ణగిరి,మేజర్న్యూస్ :** ఇరువురు మద్యం విక్రేతల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.చంద్రశేఖర్రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామ పొలిమేరలోని కొత్తపల్లె రోడ్డులో కంకర మిషన్ దగ్గర కర్నాటక రాష్ట్రానికి సంబంధించిన జాన్ 90ఎంఎల్,ఒరిజినల్ చాయిస్ విస్కీ 70 బాక్సులను స్వాధీనం చేసుకున్నామన్నారు. అందుకు వినియోగించిన వాహనంతో పాటు క్రిష్ణగిరి గ్రామానికి చెందిన బోయ హరి,బోయ చిన్నరాముడుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.చంద్రశేఖర్డ్డి తెలిపారు.

## కుక్కదాడి..చిన్నారికి గాయాలు

**గడివేముల, మేజర్న్యూస్‌ః** వీధి కుక్క దాడిలో చిన్నారి గాయపడ్డ ఘటన బిలకల గూడూరులో చోటు చేసుకుంది. శుక్రవారం మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో ఇంటి ముందర ఆడుకుంటున్న ఐదు సంవత్సరాల చిన్నారి షేక్ ఉజ్జైఫాపై ఒక్కసారిగా వీధి కుక్క దాడిచేసి తీవ్రంగా గాయపరచింది. బాలుని అరుపులు విన్న స్థానికులు కుక్కను తరిమికొట్టారు. గాయపడిన చిన్నారిని తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. గ్రామంలో వీధి కుక్కలు చాలా ఉన్నాయని కుక్కల బెడదను పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటకు రావాలంటే కుక్కల భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తిరగాల్సి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు తగినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు

## విద్యుత్ షాక్తో రైతు మృతి

**ప్యాపిలి, మేజర్న్యూస్‌ః** మండల పరిధిలోని ఊటకొండ గ్రామానికి చెందిన గంగరాజు(55) అనే రైతు శుక్రవారం విద్యుత్షాక్కు గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే రైతు గంగరాజు తన పొలానికి వెళ్ళి పంటకు నీరు కట్టడానికి మోటర్ దగ్గరకు వెళ్ళి మోటర్ను ఆన్ చేస్తుండగా విద్యుత్షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య మహేశ్వరి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. జలదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన రైతు గంగరాజు(55) (ఫైల్ఫోటో)

## అప్పుల బాధ తాళలేక మహిళా ఆత్మహత్య

**కర్నూల్ క్రైమ్ ,మెజర్ న్యూస్ :** అప్పుల బాధ తాళలేక నేపాల్కు చెందిన మాండ్రూపా (28) అనే మహిళ ఆత్మహత్య పాల్పడిన సంఘటన నగరంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లో కెళ్తే నేపాల్కు చెందిన మాండ్రూపా నేపాల్లో అప్పులు చేసి జీవనం కోసం చేసిన అప్పులు తీర్చడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కర్నూల్ నగరంలోని బంగారు పేటలో నివాసం ఉంటూ భర్తపూర్ణతోకలిసి హొటలో పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. గతంలో చేసిన అప్పుల వాళ్ళ ఇబ్బందులు పెడెతెండడంతో బాధ తట్టుకోలేక శుక్రవారం రోజు భర్త హొటల్ పనికి వెళ్లగా ఇంట్లో రేకులకు ఉన్న ఇనుప కొక్కేకి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే విషయం తెలుసుకున్న భర్త పూర్ణ హుటాహుటీనా ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయిందని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మండ్రూపా మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. భర్త పూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మృతిచెందిన తలారి నరసన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**కౌతాళం, మేజర్న్యూస్:** మృతిచెందిన తలారి నరసన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ అన్నారు. మండలంలోని వల్లూరు గ్రామంలో తలారి నరసన్న(35) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ తలారి నరసన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం బాధితా కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు అంత్యక్రియల కోసం సాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు బసవరాజ్గౌడ్, నరసన్న, మూకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 06 | జనవరి 2024

# సెర్వికల్ క్యాన్సర్‌ను నిర్మూలిద్దాం

**– కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ కె. శిల్పా**


డాక్టర్ కె. శిల్పా

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** సెర్వికల్ క్యాన్సర్‌ను నిర్మూలిద్దామని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఒటెస్ట్రిక్ అండ్ గైనకాలజిస్ట్ డాక్టర్ కె. శిల్పా అన్నారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. జనవరి మాసం సెర్వికల్ క్యాన్సర్ అవగాహన మాసం అన్నారు. సెర్వికల్ క్యాన్సర్ అనేది గర్భాయం ముఖద్వారం లేదా గర్భాశయం యొక్క మొదటి వచ్చేలో వచ్చే క్యాన్సర్ అన్నారు. ఇది నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్ అన్నారు. భారతదేశంలో ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో ఇది రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ అన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 1,24,000మంది మహిళలు ఈ క్యాన్సర్‌లో బాధపడుతున్నారన్నారు. వారిలో సగం మంది ఒక సంవత్సరంలోపు మరణిస్తున్నారన్నారు. ఈ క్యాన్సర్ వల్ల ప్రతి 8నిమిషాలకు ఒక మహిళ మరణిస్తుందన్నారు. ఈ క్యాన్సర్ వచ్చినప్పుడు సాధారణ రుతుక్రమం కాకుండా యోగి నుంచి రక్తస్రావం వస్తుందన్నారు. పీరియడ్స్ ఆగిపోయిన తర్వాత కూడా రక్తస్రావం అవుతుందన్నారు. 9 నుంచి 26సంవత్సరాల వయసు కలిగిన బాలికందరికీ హెచ్‌పీవీ టీకాలు వేయాలని సూచించారు. నయం చేయడం కంటే నివారణ ఉత్తమమన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు.

# రైతులను ఆదుకోవాలి..భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వర్ష భావం కారణంగా దెబ్బతిన్న పంటలను శుక్రవారం పరిశీలించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తాలూకా బిజెపి బాధ్యతలు భూమ కిషోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉయ్యాలవాడ మండలంలోని హరివరం, నర్సిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. వర్షాలు కురవక పంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం వెంటనే నష్టపోయినరైతులనుఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చంద్రారెడ్డి, కార్తికేయ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, మండల నాయకులు రాఘవేంద్ర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, చంద్రమౌళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మండల కేంద్రంలో ఉయ్యాలవాడలో నిరసన చేస్తున్న అంగన్వాడీల దీక్ష శిబిరాన్ని సందర్శించారు అంగన్వాడీల సమ్మెకు తమ మద్దతు ఉంటుందని ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు.


పంటలను పరిశీలిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

# గడ్డి తింటూ అంగన్‌వాడీల నిరసన


గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

**వెల్దుర్తిరూరల్,మేజర్‌న్యూస్ః** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడిలు చేపడుతున్న సమ్మె 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు గడ్డి తింటూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడిలపై ప్రభుత్వం మొండి వైఖరి తగదని, ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో గడ్డితిని బ్రతకాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. కావున మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడివర్కర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకురాలు హరిత, విజయలక్ష్మి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకి మాజీ కౌన్సిలర్ ఆర్థిక సాయం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణం 19వ వార్డు ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న రసూల్ బాషా అనారోగ్యంతో మరణించారు. అదేవిధంగా దివాకర్ నగర్‌కు చెందిన అమీర్ బాషాలు పక్షవాతంతో ఇబ్బందులు పడుతూ ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 19వ వార్డు టిడిపి ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస ఆచారి శుక్రవారం ఇరువురి మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున ఇద్దరికి కలిపి రూ. 10వేలుఆర్థికసాయం అందించి తన మంచి మనసును చాటు కున్నారు. ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకి ఆర్థిక సహాయం చేసినట్లు శ్రీనివాస ఆచారి తెలిపారు. టీడీపీ నాయకులు డిష్ ఈరన్న, ధర్మరవి, నరేంద్ర, రామదాస్, సురేంద్ర, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస ఆచారి

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16 మంది పై కేసు నమోదు ..ట్రాఫిక్ డి.ఎస్.పి

**కర్నూల్ క్రైమ్, మెజర్ న్యూస్ :** మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని శుక్రవారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం తెలిపారు. సుంకేసుల రోడ్డులోని సంజీవిని హాస్పిటల్ దగ్గర డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 15 టువీలర్లు, ఒక ఆటోను 16 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అనంతరం డ్రంకన్ డ్రైవ్ చేసిన వాహనదారులను స్వాధీనంలోకి తీసుకొని వీరందరిని కోర్టులో హాజరు పరుస్తామని ట్రాఫిక్ డిఎస్పి తెలిపారు. మద్యం మత్తులో వాహనములు నడపడం అపాయమని,మద్యం తాగి వాహనాలు నడపకూడదని సురక్షితంగా తమ ఇండ్లకు చేరాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్ మాలిబాష,ఎంపీపీ వీరభద్రుడు,ఎంపిటీసి లక్ష్మిరెడ్డి,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ రామగురివిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవోమహబూబ్ దౌలాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సచివాలయ గ్రామ ప్రజలకు స్త్రీవ్యాధి నిపుణురాలు రాధిక,ప్రత్యుష, కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు ఇమ్రాన్,సుల్తానాలు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలం రవిశంకర్రెడ్డి, జెసీఎస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మండల వైసీపి నాయకులు మల్లేశ్వరరెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, కేశవరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, రామలింగారెడ్డి,కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు భాగ్యలక్ష్మీబాయి, మహాబూబ్ హుసేన్, వైద్యారోగ్య సిబ్బంది చంద్రశేఖర్, హెల్త్ ఏడ్యుకేటర్ వెంకటమ్మ, నాయక్, సచివాలయ సిబ్బంది. గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

# టీడీపీతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం

**మాజీ ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు**


బీవీ సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హయంలోనే మైనార్టీలకు తగిన న్యాయం జరుగుతుందని, వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని, వచ్చే ఎన్నికల్లో వైకాపాను సాగనంపాలని టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన తటస్థ ముస్లిం కమ్యూనిటికి చెందిన మౌలా, మొహమ్మద్, బిలాల్, మోదీన్, షెక్షా, మదార్ వలి, మబ్బాషా, బడేసాబ్, కటిక చంద్, పెద్ద బాషా, సౌదీ రసూల్ తదితర 50 కుటుంబాలు ఎర్రబాడు గ్రామ టిడిపి నాయకులు శ్రీనివాసులు, నజీర్‌ల ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం తీసుకున్నారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే బీవీ సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వంద రోజుల తర్వాత టీడీపీ – జనసేన ప్రభుత్వం రాబోతుందని తెలిపారు. రాష్ట్రంలో నలుగున్నారేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నారని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా సైనికుల పనిచేయాలని బీవీ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. అధికార వైసిపి పార్టీ తుగ్లక్ నిర్ణయాల వల్ల విసిగిపోయి టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. బీవీ గెలిపి లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆసరా బ్రతుకుల్లో వెలుగు నింపిన వైయస్.జగన్ .. ఎమ్మెల్యే

**పెద్దకడుబూరు,మేజర్‌న్యూస్ :** వయో భారంతోను,విధివంచనతో జీవనం సాగిస్తున్న ఆసరా బతుకుల్లో వైయస్.ఆర్ పింఛన్లు పెంపు కానుక వెలుగునింపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మంత్రాలయం నియోజక వర్గం శాసనసభ్యులు వై.బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారంపెద్దకడుబూరు మండలకేంద్రంలోస్థానిక ఎంపిడిఓ కార్యాలయం అవరణంలో ఏర్పాటు చేసిన పింఛన్లు పెంపుకానుక పథకం కార్యక్రమానికిడిఎల్ఓ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన పింఛన్లు దార్లును ఉద్దేశించి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ. ఇప్పటికే రాష్ట్రంలో 90శాతంకు పైగా హామీలు నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అలాగే టీడీపీ నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే మంత్రాలయం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిడిపి తరుపున 3గురు వ్యక్తులు పోటీ పడుతున్నారు అందులో తిక్కారెడ్డికి టికెట్ వస్తోందోరాదో ముందుగా చంద్రబాబు వద్దకు వెళ్లి టికెట్ తెచ్చుకోవాలని అయన అన్నారు. సంక్షేమ పథకాలు రావాలంటే మళ్లీ జగన్ కావాలో.. చంద్రబాబు నాయుడు కావాలో మీరే నిర్ణయంచు కోండి అని చెప్పారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలంటే మీరు అండగా ఉండాలని అధే విధంగా మంత్రాలయం నుంచి వై. బాలనాగిరెడ్డిని గెలిపించాలని తాను 4వసారికూడ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాదిస్తానని సింగిల్ గా వస్తాం సింగిల్ గానే గెలిస్తామని అయన అన్నారు. మండలంలో నూతనంగా92 మందికి ఫించన్లు మంజూరు కాగా అందులో రూ. 276000లక్షలు. పాతవి 7637 మందికి గాను రూ. 654392270లక్షలు మొత్తం 7729 మంది ఫించన్‌దారులకు గాను రూ. 654668270లక్షలు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులు వై. ప్రదీప్ రెడ్డి. ఎంపిపి శ్రీ విద్య. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి. పురుషోత్తం రెడ్డి. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. ఎపి రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్. చంద్రశేఖరరెడ్డి. రవిచంద్రారెడ్డి. నవీన్ రెడ్డి. మాజీ ఎంపిపి రఘురామ్. గజేంద్రరెడ్డి. హనుమాపురం ఈరన్న. సర్పంచ్ చంద్ర శేఖర్. రామాంజనేయులు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు. గ్రామపంచాయతీ కార్యదర్శిలు సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు వివిధ గ్రామాల నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో ఛండీహోమం ప్రారంభం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం నందు అమ్మవారి దీక్షా విరమణ సందర్భంగా మొదటి రోజు ఛండీ హోమాన్ని ప్రారంభించారు. అమ్మవారికివిశేష పూజలను నిర్వహించి ఆలయం నందు ఛండీహోమాన్ని ప్రారంభించారు. ఈ ఛండీ హోమం ఆదివారం వరకు కొనసాగనుంది. సాయంకాలం ఆలయంలో హాజరైన భక్తుల సమక్షంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి పల్లకీలో కూర్చొబెట్టి పల్లకీ సేవ నిర్వహించడం జరిగింది.



# అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతలను శుక్రవారం ఆదోని పట్టణం కల్లుబావి, ప్రకాష్ నగర్ లలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, బీజేపీ నాయకులు ఇంటింటికీవెళ్లి అందజేశారు. ఆ శ్రీరాముడి అక్షింతలను ఇంట్లో పెట్టి పూజలు చేసుకోవాలని వారు ప్రజలకు సూచించారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే పూజల సందర్భంగా అక్షిం తలకు పూజలు చేసి తలపై వేసుకోవాలని కోరారు. వీరి వెంట నాయకులు దాసరి యువ రాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


అక్షింతలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**ఏపిఎస్ ఎంఐడిసి వైస్ చైర్మన్ ఎండి మురళీధర్‌రెడ్డి**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకొని, ఆరోగ్య వైద్య సేవలను పొందాలని ఏపిఎస్ ఎంఐడిసి వైస్ చైర్మన్ ఎండి మురళీధర్ రెడ్డి అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం-1 పరిదిలోని బాలుర జడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఏపిఎస్ ఎంఐడిసి వైస్ చైర్మన్ ఎండి మురళీధర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా


వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకుంటున్న అధికారి మురళీధర్‌రెడ్డి

ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు జ్వరం, బీపి, షుగర్, ఇతర చిన్నచిన్న వ్యాధులకు ఇళ్ళ దగ్గరకు వచ్చి పరీక్షలు చేసి, అందుకు అనుగుణంగా మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు, పెద్ద ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్య సిబ్బంది రెఫర్ చేయాలన్నారు. ఆయన వెంట డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య, జడ్పిటిసి సుంకన్న, గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజ, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, వైద్యులు, సచివాలయాల సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజలంతా చంద్రన్న పాలన కోరుకుంటున్నారు

**భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీవీ**


భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలంతా వైసీపీ పాలనతో విసిగిపోయారని మళ్ళీ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 20, 21, 27, 29 వార్డుల్లో బాబు షూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వార్డు ప్రజలకు బాండ్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. ఎమ్మిగనూరులో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్దే తప్పా వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణానికి తాగునీటి అవసరాల కోసం జీడీపీ ద్వారా 144 కోట్లతో ప్రాజెక్టు, ఆర్డీయస్, టెక్స్ టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులను ఇంత వరకు ముందుకు తీసుకు వెళ్లలేదన్నారు. ఎంతమంది ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చిన, ఆఖరికి జగనే తప్పుకున్న రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఎవరు ఆపలేరనిపేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 3 గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరులో టీడీపీ జెండా ఎగురు వెయ్యాలన్నారు.కౌన్సిలర్ దయసాగర్, వార్డు ఇంచార్జిలు కృష్ణ తేజ నాయుడు, శిల్పి భాస్కర్, వడ్డేకృష్ణ,తురేగల్‌నజీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీలలో రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మూడు రోజుల నుంచి కర్నాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరయ్య యూనివర్శిటీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్శిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ మహిళల బ్యాడ్మింటన్ పోటీలలో రాయలసీమ యూనివర్శిటీ తరపున పాల్గొని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కళాశాల స్పోర్ట్స్ మేనేజర్ హేమంత్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు దేశవ్యాప్తంగా 96 యూనివర్శిటీ నుంచి క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభ కనబరిచారని అందులో శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు హోరాహోరీగా జరిగిన సెమీ ఫైనల్‌లో చాలా నైపుణ్యంగా ప్రదర్శించారని ఏపీ, తెలంగాణా రాష్ట్రాలలో రాయలసీమ యూనివర్శిటీ మాత్రమే విజేతగా నిలిచిందని తెలిపారు. రాయలసీమ యూనివర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ శివకిషోర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులు రాయలసీమ యూనివర్శిటీ తరపున దేశ వ్యాప్తంగా పలుచోట్ల ప్రతిభ కనబరిచి విజయాలు కైవసం చేసుకున్నారన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు ప్రణవి, ఆకాంక్ష, జాహ్నవి, సింధుప్రియ, ఫరిహ కర్నాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరయ్య యూనివర్శిటీలో


పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు

జరిగిన పోటీలలో తృతీయ స్థానాన్ని దక్కించుకోవడం రాయలసీమ యూనివర్శిటీకే కాకుండా నంద్యాల జిల్లాకే గర్వకారణమన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి


జగనన్న సురక్షను చూపిస్తున్న మాజీ ఎంపిపి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాసు పేర్కొన్నారు. శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ జగనన్న ధ్యేయమన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలకు వచ్చి అవసరమైన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని వైద్యులకు తెలిపారు. సర్పంచు కొమ్ము దీపిక, మండల కన్వీనర్ కారం నాగరాజు, ఎంపిడిఓ కవితరెడ్డి, వార్డు మెంబర్లు మహ్మద్, గుండుబాష , లింగన్న, వైద్య సిబ్బంది, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు భరోసా వైఎస్సార్ పింఛన్


పింఛన్‌దారులకు రూ. 3వేల పింఛన్ అందిస్తున్న వైకాపా నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వృద్దుల కష్టాలను, వారి బాధలను గమనించి వారికి దేశంలో ఏ రాష్టంలో ఇవ్వని విధంగా ఇచ్చిన మాట ప్రకారమే వృద్ధాప్య పింఛన్ రూ. 3వేలు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయమని 29వ వార్డు కౌన్సిలర్ మేకల విమల, వైకాపా సీనియర్ నాయకులు మేకల నాగరాజు, ధారాప్రతాప్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిపిఆర్ నగర్ సచివాలయం నందు పెంచిన పింఛన్‌ను శుక్రవారం లబ్దిదరులకు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల చేతుల మీదుగా అందజేశారు. వైకాపా నాయకులు వి. రంగస్వామి, మహేష్, విజయ్, శివ, తాయన్న, డీలర్ కృష్ణ, వార్డు వెల్ఫేర్ సెక్రటరీ అవివేలి, సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

# విశ్రాంత శాస్త్రవేత్తకు సత్కారం

**"రసస్యందిని"పుస్తకావిష్కరణ**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల ప్రముఖ విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త కాదర్ బాద్ రవీంద్రనాథ్ 88వ జన్మదినాన్ని పురస్కరించుకొని వివిధ సాహితీ సంఘాల ప్రముఖులు వారికి ఆత్మీయ సత్కారం చేశారు. శుక్రవారం రవీంద్రనాథ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నూలు కె.వి.ఆర్ మహిళా కళాశాల తెలుగు ఉపన్యాసకులు డా.దండెబోయిన పార్వతీదేవి రచించిన "రసస్యందిని" పుస్తకాన్ని ఆవిష్కరించి, రవీంద్రనాథ్‌కు అంకితం చేశారు.పార్వతీదేవి మాట్లాడుతూ తెలుగు సాహిత్య పోషణకు రవీంద్రనాథ్‌చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వారిని నంద్యాల ఆంధ్రభోజుడుగా అభివర్ణించారు.సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా శాఖాగ్రంథాలయానికి పింగళి సూరన పేరు పెట్టడంలో రవీంద్రనాథ్ చొరవ అభినందనీయమన్నారు.రవీంద్రనాథ్ సందేశమిస్తూ తెలుగు భాషకు పూర్వవైభవాన్ని తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సమాజంలోని రుగ్మతలు నివారించేందుకు కవులు కలం పట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు జె ఎస్ ఆర్ కె శర్మ, డా.రమణమూర్తి, శ్రీనివాసమూర్తి, లీలావతి, శేషఫణి, మాబుబాష, ప్రసాద్ , నీలం వెంకటేశ్వర్లు, రఫీ,నరేంద్ర,డా.కిషోర్ నీలకంఠమాచారి తదితరులుపాల్గొని రవీంద్రనాథ్ దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు.

# రానున్నది టిడిపి ప్రభంజనమే..

**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**


పాత్రికేయులతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని, తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 9వ తేదిన ఆళ్ళగడ్డకు నారా చంద్రబాబునాయుడి పర్యటన సందర్భంగా నిర్వహించే సభా ప్రాంగణాన్ని శుక్రవారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, నంద్యాల జిల్లా టిడిపి ఇంచార్జ్ ఎన్ఎండి. ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఉమ్మడి కర్నూలు జిల్లా పరిశీలకులు ప్రభాకర్‌చౌదరి, గౌరువెంకట్‌రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్‌లతో కలిసి డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పరిశీలించారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తొమ్మిదవ తరగతి విద్యార్థిని నవ్యశ్రీకి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయంను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కోటయ్య మాట్లాడుతూ విద్యార్థిని జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 10న రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ నందు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు శివశంకర్, ఐ డి కె శాస్త్రి ,మహబూబ్ బాషా, వై శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సురేష్ అప్ప, అంబటి రాజశేఖర్ రెడ్డి, మోహన్ రాజు, పిడి దాదాపీర్,పిఈటి భారతి పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్‌టియు నాయకులు

# రీ సర్వేతో పక్కాగా భూ హక్కు..

**పాములపాడు, మేజర్ న్యూస్ :** రీ సర్వేతో పక్కాగా భూహక్కు కల్పిస్తున్నామని ఎమ్మార్వో రత్న రాధిక అన్నారు.మండలం లో రీ సర్వే పూర్తి అయిన భానుముక్కల వాడాలా గ్రామాలలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ప్రవేశపెట్టిందని దాని ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు డ్రోన్ ద్వారా పొలాల కొలతలు వేయడం జరుగుతుందన్నారు తెలుపుతూ రైతులకు నోటీసులు పంపిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ సమావేశంలో డిటి పఠాన్ బాబు మండల సర్వే భాస్కర్ వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం | 06 జనవరి 2024

# వైఎస్సార్ పెన్షన్ కానుక

**ఆదోని మేజర్ న్యూస్** : సీఎం జగన్ ప్రవేశ పెట్టిన నవరత్నాల్లోభాగంగా, సీఎం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేస్తున్నట్లు కర్నూలు జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదన్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు



వైఎస్సార్ పెన్షన్ కానక అంద జేస్తున్న వైఎస్సార్ జిల్లా కార్యదర్శి

కర్నూలు వైఎస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదన్ శర్మ చేతులమీదుగా లబ్దిదారులకు రూ.3వేలు పెన్షన్ కానుక అందజేశారు. ముందుగా వారు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పేదల అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా సాయిప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రవి కుమార్, అబ్రహాం, అగ్గిరాముడు, సులోచనమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను అక్రమ అరెస్టులు చేయడం తగదు



పోలీస్‌స్టేషన్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్** : గత 22 రోజులుగా నిరవధిక నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం ఛలో కలెక్టరేట్ వెళ్తున్న వారిని అరెస్టు చేయడం దారుణమని సీఐటీయు నాయకులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ నాయకులు రవిలు పేర్కొన్నారు. బుధవారం ఆస్పరి ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడి కార్యకర్తలను బస్ నిలిపి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి అక్రమ అరెస్టులు చేయడం చూస్తే ఎమార్జెన్సీని తలపించే విధంగా ఉందన్నారు. అంగన్‌వాడీలకు సమస్యలను పరిష్కరించకపోతే వైసీపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి, ఆలూరు అంగన్‌వాడి కార్యకర్తలు ఈరమ్మ, నాగమణి, లేపాక్షి, మస్తాన్‌బీ, రాధమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.

# మహిళలకు సువర్ణ అవకాశం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాజకుమార్ ఫౌండేషన్ ద్వారా మహిళలకు సువర్ణ అవకాశం కల్పించినట్లు రాజకుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రత్నకుమారి తెలిపారు. శుక్రవారం రాజకుమార్ ఫౌండేషన్ కార్యాలయంలో మహిళలకు బ్యూటీషియన్,



కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్న దృశ్యం

కంప్యూటర్ మగ్గం వర్క్, కుట్టు శిక్షణ తరగుతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఆయా రకాల సమస్యలు ఇబ్బందులను ఎదుర్కొవడానికి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నామన్నారు. ఎవరైనా ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలులో మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్లు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం ఈ సమెమ 20వరోజుకు చేరుకుంది. ఈ మేరకు కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాక్రిష్ణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి, సీఐటీయూ నగర అధ్యక్షుడు నరింహులు మాట్లాడుతూ కార్మికులకు వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలన్నారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ, వీక్లి ఆఫ్‌లు కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రఘుశేఖర్, నరేష్, ఇస్మాయిల్, నవీన్, బాబ్జీ, పరమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# హలో వాల్మీకి ఛలో కర్నూలు యువగర్జన పోస్టర్ల విడుదల

**బేతంచెర్ల మేజర్ న్యూస్** : వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన కర్నూలులో జరిగే యువగర్జన సభను విజయవంతం చేయాలని వాల్మీకి



యువసేన వినోద్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి నాయిని రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో బోయాలకు ఎస్ టి పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చి 5 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తున్నారని అన్నారు. రాబోవు రోజులలో బోయాల సత్తా చూపిస్తామని మండలంలోని బోయాల అందరూ పెద్దఎత్తున తరలివచ్చి యువగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా మద్దిలేటి స్వామి, పిక్కిలి మద్దిలేటి స్వామి, మద్దయ్య, పి వెంకటేశ్వర్లు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మా జీతాలు పెంచు జగనన్నా.. నీకు పొర్లు దండాలు పెడతాం..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** మా వేతనాలు పెంచు జగనన్నా నీకు పొర్లు దండం పెడతాం అంటూ అంగన్ వాడీ మహిళలు,ఆయాలు ఆలూరు దీక్షా శిబిరంలో పొర్లుదండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో 25వ రోజు చేపట్టిన సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు,పెన్షన్ 50 శాతం ఇవ్వాలని, వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ఖాళీగా ఉన్న సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయాలంటూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసనలు,ధర్నాలు చేపడుతుంటే ప్రభుత్వం దాడులకు,అరెస్టులు,నోటీసులు ఇవ్వడాని ఖండిస్తున్నా మన్నారు. గతంలో ప్రభుత్వాలు మహిళలపై దాడులు చేయగా ప్రభుత్వాలను కూల్చివేసిన సంఘటనలు గుర్తు చేసుకోవాలని



వేతనాలు పెంచమని పొర్లు దండాలు పెడుతున్న అంగన్‌వాడీలు..

అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నారాయణ స్వామి,కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ ఏపిఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయశ్రీ,భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి ఆలూరు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను ప్రాతిపదికన నిర్వహించండి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికల విధుల్లో అలసత్వం లేకుండా అప్పగించిన పనులను నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్‌కు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డిని కలిసి ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన పనుల్లో అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని అన్ని నియోజకవర్గాల స్పెషల్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఫారం-6,7,8 దరఖాస్తులన్నీ పెండింగ్‌లో లేకుండా ఎప్పటికపుడు విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. అధికంగా తొలగింపులు, మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే అందుకు గల కారణాలను చూపాలన్నారు. జన్‌కు క్యారెక్టర్ ఉన్నవి 10కంటే ఎక్కువ ఓట్లు వున్న కుటుంబాలకు సంబంధించిన వివరాలు, పోలింగ్ స్టేషన్లలో మౌళిక వసతుల కల్పన, డిస్పాచ్ కేంద్రాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వీఆర్ఓ పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్‌డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, యం.దాస్‌లు మరియు స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

### –తాలూకా ఇంచార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** వృద్ధాప్యంలో అవ్వతాతలకు వైఎస్సార్ పెన్షన్ కానుక ఎంతో భరోసా అని ప్రజాసంక్షేమమే వైసీపీ ధ్యేయమని ఆలూరు తాలుక ఇంచార్జీ గుమ్మనూరు నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్సార్ పించన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ పెన్షన్‌ను రూ.3వేలకు పెంచారన్నారు. పెన్షన్ పెంచడం వలన అవ్వ తాతలకు మంచి జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని సీఎం జగన్ అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం లబ్దిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాణెమ్మ, మండల కన్వీనర్ పెద్దయ్య, సొసైటీ ఛైర్మన్ కట్టేల గోవర్ధన్, మాజీ



వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేస్తున్న ఇంచార్జీ గుమ్మనూరు నారాయణస్వామి

మండల కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సర్పంచు రాధమ్మ, కో-కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సొసైటీ సీఈఓ ఆశోక్, చిన్నహోతూరు సర్పంచు హరికృష్ణ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ బి.టెక్ వీరభద్ర, తిమ్మప్ప, ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి జంప్లా నాయక్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైసిపి అరాచక పాలనతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకపోయిందని, రాష్ట్ర భవిషత్ బాగుండి, ప్రజలకు సుపరిపాలన అందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు ప్రాంతంలో భవిషత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నాగూర్ ఖాన్ ఇంటి వద్దనుంచి బుడ్డా ప్రారంభించారు. ఇంటింటికి తిరుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమాభివృద్ధి, వచ్చే ఎన్నికల్లో ఇచ్చిన హామిలను గురించి వివిరిస్తు వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ఎండగట్టారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా సైకోలాగా పాలన సాగిస్తు రాష్ట్రాన్ని భ్రస్తుపట్టించి , రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. ఉచిత పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తు రాష్ట్ర భవిషత్‌ను అగమ్యగోచరించగా తయారు చేశారని అన్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని అన్నారు. అభివృద్ధి అంటే బటన్ నొక్కడమే అనే భ్రమలో వైసిపి నాయకులు ఉన్నారని, మీ మోసపూరిత



భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మాటలను నమ్మె స్థితిలో ప్రజలు లేరన్నారు. ఉద్యోగులను, కార్మికులను, ప్రజలను పిచ్చతుగ్లక్ పాలనతో ముప్పుతిప్పలు పెడుతున్న జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖామని అన్నారు. అనంతరం సాయిబాబా ను దర్శించుకొని రాష్ట్ర భవిషత్ బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణు, శివప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకులు కలిముల్లా, నాయకులు సతీష్, రామ్మూర్తి, నాగూర్‌ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలుకు వెళ్లి పింఛన్ పంపిణీ



పింఛన్ అందజేస్తున్న వాలంటరీ సురేష్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామానికి చెందిన జల్ల విజయలక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఆ గ్రామానికి చెందిన వాలంటరీ బిటి.సురేష్ కర్నూలుకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలంటరీ బిటి.సురేష్ మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని వాలంటరీ వ్యవస్థను తీసుకవచ్చారని, అందువల్ల తాను తమ గ్రామానికి చెందిన జల్ల విజయలక్ష్మికి పింఛన్ పంపిణీ చేశానన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ఎవరు ఇబ్బందులకు గురికాకుండా తాము జగనన్న ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నామన్నారు.

## రవీంద్ర కళాశాలలో రక్తదాన కార్యక్రమం



రక్తదానం చేస్తున్న విద్యార్థిని

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర సమీపంలో రవీంద్ర మహిళా కళాశాలలో శుక్రవారం హెల్త్‌క్లబ్ స్వస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో రక్తదాన కార్యక్రమం, బ్లడ్ గ్రూప్ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారిని కాపాడుకోచ్చన్నారు. 30మంది విద్యార్థినిలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అహల్య, హెల్త్ క్లబ్ స్వస్థ కో-ఆర్డినేటర్ దీప్తి, ప్రేమ, మన్విి పాల్గొన్నారు.

## నేడు నూతన దుకాణాలకు లాటరీ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పాతబస్టాండు కొండారెడ్డిబురుజు వద్ద నూతనంగా నిర్మించిన దుకాణాలకు శనివారం లాటరీ పద్ధతిలో టెండర్ నిర్వహిస్తున్నట్లు మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. శుక్రవారం టెండర్ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 12దుకాణాలకు 40దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో రెండు దుకాణాలు ఆప్కో వస్త్రాలయం, మరొకటి మత్స్య వ్యాపారానికి కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన వాటికి లాటరీ పద్ధతిన దుకాణాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం కాలపరిమితి ఉండే దుకాణాలకు నెలకు రూ.8వేలు అద్దె చెల్లించాలని, లాటరీలో పాల్గొనే నిర్వహకులు రూ.లక్ష గుడ్‌విల్ చెల్లించాలన్నారు. ఏదైనా బ్రాండ్ ఫ్రాంచైజీ ఉన్నవారికి ప్రత్యేకంగా దుకాణం కేటాయిస్తామన్నారు. ఈ టెండర్లు నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు ఉదయం 11గంటలకు జరుగుతాయని తెలిపారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు.. లక్షన్నర స్వాధీనం..

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరి లో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి వారి నుండి లక్ష 55 వేల100 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. చిప్పగిరి లో భారీ ఎత్తున పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూల్ నుండి స్పెషల్ టాస్క్ పోలీసు అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించి పేకాట శిభిరాలపై దాడులు చేసినట్లు వారు తెలిపారు. అయితే పట్టణంలో ఇంత భారీ మొత్తంలో పేకాట ఆడుతుంటే లోకల్ పోలీసులు కళ్ళకు గంతలు కట్టుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా జిల్లా అధికారులు దాడులు చేస్తే తప్ప పేకాట రాయుళ్లు దొరకడం లేదని లోకల్ లో ఉన్న పోలీసులకు వారితో ఏమైనా సత్సంబంధాలు ఉన్నాయో అని అనుమానం కలుగక తప్పదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఏపీ టీడీపీ క్రిష్టియన్ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



నిరసన తెలుపుతున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ టీడీపీ క్రిష్టియన్ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు దువ్వూరు భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ క్రిష్టియన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర యేళ్ల వైసీపీ పాలనలో క్రిష్టియన్‌లను నిలువునా ముంచి వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వంలో క్రిష్టియన్‌లకు, దళితులకు 28 పథకాలు అందించిన ఘనత చంద్రబాబునాయుడుదేనని గుర్తుచేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలన్ని రద్దుచేసి ఉత్తుత్తి బటన్‌లు నొక్కుతూ ప్రజలను మోసం చేశారన్నారు. క్రిష్టియన్‌లను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వైసీపీ ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని వారికి ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, ఉపాధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వా... తాతల జీవితాల్లో వెలుగులు నింపింది జగనే : ఎమ్మెల్యే

– పండుగలా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం

–మాటిచ్చారంటే నెరవేర్చే ఏకైక నాయకుడు జగన్



పించన్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ముసలితనంలో కన్నవారు సైతం పట్టించుకోని ఈ రోజుల్లో అవ్వాతాతలకు నేనున్నానంటూ అండగా నిలిచి పించన్ సొమ్మును పెంచి నేరుగా అవ్వతాలకు అందిస్తు వారి జీవితాల్లో వెలుగులు నింపింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినే అని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ఎంపిడిఓ మోహన్ కుమార్, కమీషనర్ శ్రీనివాసరావులు పించన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరు కాగా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ మాట తప్పని , మడమ తిప్పని నాయకుడు జగన్ అని, దానికి నిదర్శనం రూ. 2వేల పించన్‌ను 3వేలు పెంచి అవ్వాతాతలకు నేరుగా ఇంటివద్దనే అందిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే నవరత్నాల పేరుతో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధి అంటే ఏంటో చూపించిన పార్టీ వైసిపినే అని అన్నారు. ఆపదలో ఉన్నామంటూ తనవద్దకే వస్తే స్పందించి ఆర్థిక సహాయం అందించడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. ముసలితనంలో కన్నవారికి సైతం భారమైతే నేనున్నానంటూ ముందుకు వచ్చి అవ్వాతాలకు అండగా నిలిచామని అన్నారు. తాము చేసిన అభివృద్ధి ఏమిటో ప్రతిపక్ష నాయకులకు కనబడడం లేదా అని అన్నారు. రానున్న ఎన్నికల్లో మల్లి వైసిపి గెలుస్తుందని, తాము చేసిన సంక్షేమాభివృద్ధే శ్రీరామ రక్షగా నిలిచి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కొత్తగా పించన్‌ల మంజూరైన లబ్ధిదారులకు పించన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మారూఫ్ ఆసియా, వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు నగదు జమ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.4.02కోట్లు జమ చేశామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా తెలిపారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుతో పాటు ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలాం, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డీఆర్వో పుల్లయ్య, డీఆర్డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా హబీబుల్లా మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఆగస్టు 2023 నుంచి డిసెంబర్ 2023వరకు అర్హులై ఉండి ఏ కారణంతోనైనా లబ్దిపొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.4.02కోట్లు సీఎం జమ చేశారన్నారు. ఇందులో భాగంగా అమ్మ ఒడి కార్యక్రమం కింద 1616మంది లబ్దిదారులకు రూ.2.30లక్షలు, జగనన్న చేదోడు కింద 614మందికి రూ.6.14లక్షలు, ఈబీసీ నేస్తం కింద 163మందికి రూ.2.44లక్షలు, వైయస్సార్ కళ్యాణమస్తు, షాదితోఫా కింద 88మందికి రూ.7.42లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం కింద 27మందికి, రూ.4.04లక్షలు, వైయస్సార్ వాహనమిత్ర కింద 77మందికి రూ.7.70లక్షలు మొత్తం 2,585మందికి రూ.4.02కోట్లు జమ చేశామని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కును అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచేర్ల పటణంలోని వైయస్ఆర్‌పీ కార్యాలయంలోని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చోరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి పంపిణీ చేశారు. బేతంచెర్లకు చెందిన పాపసాని రామిరెడ్డి రూ 1.20 లక్షలు, సద్దాల వెంకటరామిరెడ్డి రూ 1.20 లక్షలు, గోరుమనుకొండ తండాకు చెందిన నేనవత్ మలయ్య నాయుక్ , రూ. 70 వేలు, ముసలాయి చెరువు గ్రామానికి చెందిన మిదుతూరి రాంభూపాల్ రెడ్డి రూ. 50 వేలు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజ వలి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, మండల కన్వీనర్ తిరుమలేష్ రెడ్డి, గోరుమనుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, ముద్దవరం వైఎస్ఆర్‌పి నాయకులు కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ వరం జగనన్న ఆరోగ్య సురక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేదలందరికీ వైద్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్ఠాత్మకమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నారని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి తెలిపారు. అందులో భాగంగా రెండ వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బృహత్తరమైన కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందడం జరుగుతుందన్నారు. పట్టణాలలోని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వివిధ రకాలైన అనారోగ్య సమస్యలకు స్వస్తి పలికేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస రెడ్డి, గ్రామ నాయకులు దూదేకుల బాబు, బూరం శివలింగం, మలిరెడ్డి క్రిష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమ సింహా నాయక్, పెద్దినేని చిన్నన్న, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, వైద్యాధికారులు కిరణ్‌కుమార్, దినేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 06 | జనవరి 2024

# పొడగించిన రైళ్ల ప్రారంభం 9కి వాయిదా

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** నంద్యాల, కడప మార్గంలో ప్రస్తుతం నడుస్తున్న 07284/07285 డెమో ప్యాసింజర్ రైలును రేణిగుంట వరకు, హుబ్లి, విజయవాడ మార్గంలో నడుస్తున్న 17225/17226 అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలును నరసాపురం వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ రెండు రైళ్లకు వీడియో కాన్ఫరెన్స్ విధానంలో శనివారం ప్రారంభించాల్సి ఉండగా సాంకేతిక కారణాల రీత్యా వాయిదా వేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైళ్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ నెల 9వ తేదీన ప్రారంభిస్తారని వారు వెల్లడించారు. ఈ రైళ్లకు సంబంధించిన టైంటేబుల్ ఆదివారం విడుదల అయ్యే అవకాశం ఉందని వారు స్పష్టం చేశారు. డెము ప్యాసింజర్ రైళును రేణిగుంట వరకు పొడగించడంతో నంద్యాల ప్రాంత శ్రీవారి భక్తులకు మంచి అవకాశం కాగా, అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు నరసాపురం వరకు పొడగించడంతో కోనసీమ ప్రాంత పర్యాటకులకు ప్రయోజనకారిగా ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి



ఎక్స్‌ప్రెస్‌కు నంద్యాల నుంచి రిజర్వేషన్ కోటాను గణనీయంగా పెంచాలని కోరుతున్నారు.

# ఉమామహేశ్వరుల హుండీ ఆదాయం రూ.38లక్షలు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నందు శుక్ర వారంనాడు పర్యవేక్షణ అధికారి శశికుమార్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపును నిర్వహించారు. భక్తులు స్వామి వారికి కానుకల రూపంలో హుండీ ద్వార 38లక్షల 9వేల 924 రూపాయలను సమర్పించారు. గత 6నెలల కాలానికి ఈ హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ తోట బుచ్చిరెడ్డి, ఈ.ఒ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు మరియు శ్రీబాలాజి సేవా సమితి సేవకులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న సేవకులు

# కర్నూలులోని దళితుల్లో చైతన్యం తీసుకువస్తాం: టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలులోని దళితుల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు దళిత బిడ్డ మేలుకో పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని టీడీపీ సీనియర్ దళిత నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. వాడవాడలా తిరిగి దళితులను కలిసేందుకు నేతలందరూ ఈ కార్యక్రమం చేసేందుకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏం చేశామన్నది వివరిస్తామన్నారు. దీంతోపాటుఈ ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో తెలియజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ వస్తేనే దళితులందరికీ మేలు జరుగుతుందన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన నగరమా మేలుకో కార్యక్రమం మాదిరిగానే మైనార్టీ కమిటీ, మహిళా కమిటీ కూడా స్వతహాగా ముందుకొచ్చి కార్యక్రమాలు చేయడం సంతోషించే విషయమన్నారు. దళితుల నాయకుల ఆధ్వర్యంలో చేయనున్న ఈ కార్యక్రమాన్ని 33వార్డుల్లో విజయవంతంగా పూర్తి చేసి చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, సీనియర్ నాయకులు బొల్లెదుల రామక్రిష్ణ, దేవా, సుంకన్న, పోతురాజు రవి, గున్నామార్క్, సురేంద్ర, మోహన్, నాగన్న, సుందరరాజు, జూటూరు రవి, రాజ్‌కుమార్, నరసింహులు, పాల్‌రాజ్, ప్రసాద్, ఈశ్వర్, పెంచలయ్య, శ్యాం, ప్రభాకర్, శ్రీనివాసులు, పవన్, పండు, కిరణ్, అజయ్, భాస్కర్, దేవరాజు పాల్గొన్నారు.

# రేషన్ కిట్స్‌ను తక్షణమే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టండి

**– జేసీ నారపురెడ్డి మౌర్య**



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జిల్లాలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే టేక్ హోమ్ రేషన్ కిట్స్‌ను తక్షణమే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జేసీ నారపురెడ్డి మౌర్య సంబంధితాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో టేక్ హోమ్ రేషన్ కిట్స్ పంపిణీపై అధికారులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి నెల 1, 2వతేదీల్లో అంగన్‌వాడి సెంటర్లకు చేరుకున్న కిట్లను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. హొళగుంద, హాలహర్వి ప్రాంతాల్లో రాగుల సరఫరా సరిగా లేదనే ఫిర్యాదులు వచ్చాయని, ఆ ప్రాంతంలో రాగులను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కేవీఎస్ఎం ప్రసాద్, సివిల్ సప్లయ్ డీఎం షర్మిల, సివిల్‌సప్లయ్ డీటీలు, ఎండీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రాకకు ఏర్పాట్లు పరిశీలన

**అఖిల నివాసంలో సమావేశమైన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :**మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమంలో భాగంగా ఈనెల తొమ్మిదిన ఆళ్లగడ్డ పట్టణానికి రానున్నారు. పట్టణ శివారులో ఉన్న బివిఆర్ స్కూల్ ఎదురుగా ఉన్న మైదానంలో బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మాజీ మంత్రి భూమా అఖిలప్రియతో పాటు నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నంద్యాల టిడిపి ఇన్చార్జి ఎన్ ఎండీ ఫరూక్, గౌరు వెంకట్ రెడ్డి, శ్రీశైలం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, టీడిపి కోఆర్డినేటర్ ప్రభాకర్ చౌదరి, డోన్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డిలు శుక్రవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. వేదిక ఎక్కడ ఉండాలి తదితరు అంశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రభాకర్ చౌదరితో పాటు పరిశీలకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. 20 సంవత్సరాల తర్వాత ఆళ్లగడ్డ సభ నుండి ఎన్నికల శంఖారావం మొదలవుతుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పాటు నంద్యాల పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలన్నారు. టిడిపి కోఆర్డినేటర్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల శంఖారావంలో భాగంగా ప్రతి పార్లమెంటులో మా అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభలను నిర్వహిస్తున్నామన్నారు.ప్రజల యొక్క సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలుగుదేశం పార్టీ భరోసాతీసుకుంటుందని,ప్రజలతో చెప్పేందుకే చంద్రబాబు నాయుడు ఇక్కడకు వస్తున్నారన్నారు. లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన అన్నారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నివాసంలో నాయకులందరూ సమావేశమై బహిరంగ సభకు ఏర్పాట్లకు సంబంధించి దిశా, నిర్దేశాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, చాగలమర్రి, సిరివెళ్ల తెదేపా ఇన్చార్జిలు నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అఖిలప్రియ గృహంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# మహానంది క్షేత్రంలో వేలాల ద్వారా రూ.2.79కోట్ల ఆదాయం

**మహానంది, మేజర్‌న్యూస్ః** మహానంది పుణ్యక్షేత్రంలో పలు వేలాల ద్వారా రూ.2,79,17.35ల ఆదాయం లభించినట్లు ఏఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం క్షేత్ర పరిధిలోని పోచా విశ్రాంతి భవనంలో జరిగిన ఫీల్డ్, బహిరంగ వేలాల ద్వారా ఈ మొత్తం లభించిందన్నారు. ఇందులో సెల్ పాయింట్ నిర్వహణ కొరకు మహానందికి చెందిన మనోహర్ రెడ్డి రూ.18లక్షల 27వేలు అత్యధిక వేలం పాడినట్లు ఆయన తెలిపారు. అలాగే టోల్‌గేట్‌ల నిర్వహణ కొరకు నంద్యాలకు చెందిన శివశంకర్ రెడ్డి రూ.1,71,22,535లు, పాదరక్షలు భద్రపరచుకొను హక్కుకొరకు మహానందికి చెందిన వేణుగోపాల్ రెడ్డి రూ.16లక్షల 3వేలు, సాంప్రదాయ దుస్తులు విక్రయించుకునే హక్కు కొరకు మహానందికి చెందిన హరిబాబు రూ.8లక్షల 50వేలు, తలనీలాలు పోగు చేసుకునే హక్కుకొరకు చీమకుర్తికి చెందిన యాదగిరి రూ.5లక్షల 55వేలు, అభిషేక పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు కొరకు మహానందికి చెందిన భూమా మహేష్‌బాబు రూ.47లక్షల 2వేలు, మరుగుదొడ్ల నిర్వహణ కొరకు మహానందికి చెందిన మహాలక్ష్మి రూ.12లక్షల 50వేలు, క్షేత్ర పరిధిలోని చింత ఫలసాయం సేకరించుకునేందుకు బొల్లవరంకు చెందిన ఓబులపతి రూ.7,500లకు అత్యధిక వేలాలు పాడి దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. ఈ వేలాలలో చైర్మన్ కొమ్మా మహేశ్వర రెడ్డి, సామూహిక ఆలయాల ఈఓ జనార్ధన్‌శెట్టి, ధర్మకర్త వెంకటేశ్వర్లు, ఏఈఓ మధు తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటలో పాల్గొన్న దృశ్యం

# అంగన్‌వాడీలపై కక్ష కట్టిన జగన్ రెడ్డి–బీసీ ఇందిరమ్మ

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడి వర్కర్స్‌కి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 నాటికి అంగన్‌వాడీల జీతం 4200రూపాయలు కాగా చంద్రబాబునాయుడు 10,500రూపాయలకి పెంచారు అంటే ఏకంగా 6,300 రూపాయలు పెంచి అంగన్‌వాడీలకు ఆర్థిక చేయూత అందించారు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ అంగన్‌వాడీల జీతం 13650 కంటే ఒక వెయ్యి ఎక్కువ ఇస్తా అనిప్రగ్బాలు పలికి కేవలం 11500 ఇస్తున్న జగన్ రెడ్డి అంగన్‌వాడీలను మోసం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు అసభ్యకర పదజాలతంతో అంగన్‌వాడీ వర్కర్స్‌ని తిట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత నాలుగు సంవత్సరాలుగా మహిళల మీద దాడులు జరుగుతున్నా మహిళలకు ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ లేకుండా పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ

# నంద్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఆర్టీసీ బస్సు - ఆటో ఢీ - ఇద్దరు మృతి**





**నంద్యాల క్రైమ్, మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణ శివారు శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరుమృతిచెందారు. వివరాల్లోకి వెళితే..నంద్యాల నుంచి కర్నూలు బైపాస్ రోడ్డు కుందు బ్రిడ్జి పై ఆర్టీసీ బస్సు మరియు ఆటో ఢీ కొన్నాయి. ఆటో డ్రైవర్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మృతిచెందారు. నంద్యాల నుండి వెళ్తున్నకార్‌ను ఓవర్ టేక్ చేయబోయిన ఆటో ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్ దాస్, 28 ఏళ్ల ప్రయాణికురాలు అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తు న్న మరికొంత మందికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను నంద్యాల జిజిహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.ప్రమాదంపైట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆటో డ్రైవర్ దాస్ శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతురాలని గుర్తించాల్సి ఉంది.

